క్లుప్తంగా

సమస్యలన్నీ పరిష్కరిస్తాం

• ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి



ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న నర్సింహారెడ్డి, రంగారెడ్డి

చౌటుప్పల్: చౌటుప్పల్‌లోని జూనియర్ సివిల్ జడ్జి కోర్టు పరిధిలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తామని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. ఇటీవల ఎన్నికైన బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వాకిటి నర్సింహారెడ్డి, కార్యవర్గ సభ్యుడు రంగారెడ్డి శనివారం ఎమ్మెల్యేను హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు.

మహాసభ వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ



వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

సంస్థాన్‌నారాయణపురం: ఆలేరులో ఈనెల 25, 26, 27 తేదీల్లో అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర రెండో మహాసభలు నిర్వహించనున్నారు. వీటికి సంబంధించిన వాల్‌పోస్టర్లను శనివారం ఆ సంఘం ఆధ్వర్యంలో సంస్థాన్‌నారాయణపురం మండలంలోని లచ్చమ్మగూడెం గ్రామంలో ఆవిష్కరించారు. ప్రజలు, రైతులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కొర్ర సర్వన్, మండడి అమరేందర్‌రెడ్డి, నర్సింహ, బొడ్డు అబ్బయ్య, దాసరి పెద్దులు, మేకల ముత్తయ్య, వావిళ్ల రాములు, వీరస్వామి, తదితరులున్నారు.

చలివేంద్రం ప్రారంభం

చౌటుప్పల్: కాకతీయ కమ్మ సేవా సమితి ఆధ్వర్యంలో లైన్‌మెన్ వక్కంటి తిరుపతయ్య జ్ఞాపకార్థం చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈకేంద్రాన్ని శనివారం మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు ప్రారంభించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ గోపగోని లక్ష్మణ్, పాశం సంజయ్‌బాబు, రావి చంద్రశేఖర్‌రావు, వక్కంటి రాజాచంద్ర, కానూరి రాంబాబు, కొడాలి రాఘవేంద్రరావు, ప్రసన్నకుమార్, తన్నీరు రాంబాబు, శ్రీనివాస్‌రావు, జెల్ల మురళి, మురళి, సత్యం, కిరణ్ ఉన్నారు.

యాదగిరిగుట్ట: యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహ స్వామి వారి ఆలయానికి వచ్చే భక్తులతో పాటు స్థానిక ప్రజల దాహార్తిని తీర్చేందుకు యాదగిరిగుట్ట పట్టణంలో వృక్షం ఇన్నా డెవలపర్స్, గ్యానీ సిటీ సహకారంతో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. కేంద్రాన్ని ట్రాఫిక్ సీఐ శివశంకర్‌గౌడ్, ఎస్సై చంద్రశేఖర్‌లు శనివారం ప్రారంభించారు. రోటరీ క్లబ్ అధ్యక్షుడు ధీకొండ వెంకటేష్ మాట్లాడుతూ మున్సిపల్ కమిషనర్ శ్రావణ్‌కుమార్ రెడ్డి సూచన మేరకు చలివేంద్రాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ ప్రధాన కార్యదర్శి చిత్తర్ల బాలయ్య, కోశాధికారి బెలిదే అశోక్, కైరంకొండ సుధీర్, ఆకుల సురేష్, పబ్బాల రాములు తదితరులున్నారు.

అప్రమత్తత తప్పనిసరి

మోత్కూరు: గ్రామాల్లో జరుగుతున్న దొంగతనాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ ఏమిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని బుజిలాపురం గ్రామంలో శనివారం సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేస్తామని పేర్కొన్నారు.

మహిళలకు చీరల పంపిణీ

వలిగొండ : మండలంలోని నాగారం గ్రామంలో మంచికంటి శోభా జగన్ జన్మదినం సందర్భంగా వారి తల్లిదండ్రులు మంచికంటి స్వరాజ్యలక్ష్మీ యాదగిరిల జ్ఞాపకార్థం శనివారం మహిళలకు చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ తీగల కిష్టయ్య, ఎంపీటీసీ బెలిద సునీత, నాగార్జున పాల్గొన్నారు.

14న భీం యాత్ర

భువనగిరిటౌన్: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుని ఈ నెల 14న భువనగిరి పట్టణంలో నిర్వహించనున్న భీం యాత్రను విజయవంతం చేయాలని మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు, మున్సిపల్ మాజీ చైర్మన్ బర్రె జహంగీర్ కోరారు. శనివారం యాత్ర వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు దొనకొండ రాములు, బండారు రవివర్ధన్, ఈరపాక నర్సింహ, బట్టు నర్సింగరావు, నర్సింహ, వెంకటేశం, అన్నంపట్ల కృష్ణ, పాశం శివనంద్ ఉన్నారు.

పునరాలోచన చేయాలి

భువనగిరిటౌన్: ముస్లిం మహిళా ఉపాధ్యాయురాలు సబిహా మదాహత్‌ను ఉద్యోగం నుంచి తొలగించడంపై ప్రభుత్వం పునరాలోచించాలని తెలంగాణ మైనార్టీ ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఎండీ గులాం ఇద్రీస్ కోరారు. శనివారం భువనగిరిలో నిర్వహించిన యూనియన్ జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని పదో తరగతి పరీక్షా కేంద్రంలో హిందీ పేపర్ ఇన్విజిలేటర్ ప్రమేయం లేదని, అది ముందస్తు పథకం ప్రకారం జరిగిందన్నారు. ప్రభుత్వం సరైన విచారణ చేయాలని కోరారు. సమావేశంలో నాయకులు కలీం, సోహెల్, జహంగీర్, మాజిద్ ఉన్నారు.

నిద్రావస్థలో నిఘానేత్రాలు





వంగపల్లి గ్రామంలో నిరుపయోగంగా ఉన్న సీసీ కెమెరాలు

- వంగపల్లిలో పనిచేయని సీసీ కెమెరాలు
- వరుస చోరీలతో జనం బెంబేలు
- వినియోగంలోకి తీసుకురావాలని కోరుతున్న గ్రామస్తులు

యాదగిరిగుట్ట రూరల్: శాంతిభద్రతల పరిరక్షణలో సీసీ కెమెరాలు కీలకపాత్ర పోషిస్తాయి. ఎలాంటి ఘటనలు జరిగినా నిందితులను పట్టుకోవడంలో దోహదపడతాయి. అలాంటి సీసీ కెమెరాలు యాదగిరిగుట్ట మండలంలోని వంగపల్లి గ్రామంలో పనిచేయడం లేదు. వాటి నిర్వహణ సరిగ్గా లేక నిరుపయోగంగా మారాయి. దీంతో ఇటీవల జరుగుతున్న వరుస చోరీలకు గ్రామస్తులు భయాందోళన చెందుతున్నారు. రాత్రి వేళల్లో ఎప్పుడు ఏం జరుగుతుందో అర్థంకావడం లేదని పేర్కొంటున్నారు. వెంటనే సీసీ కెమెరాలకు మరమ్మతులు చేయించి వినియోగంలోకి తీసుకురావాలని కోరుతున్నారు.

25 సీసీ కెమెరాలకు..

గ్రామంలోని ఆయా ప్రధాన రహదారుల్లో దాతల సహకారంతో 25 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. ఇందులో 4, 5 సీసీకెమెరాలు మినహా మిగతావేవీ కూడా పనిచేయడం లేదు. వాటి నిర్వహణ సరిగ్గా లేక నిరుపయోగంగా మారాయి. దీంతో చోరీలకు పాల్పడే వారు, సులువుగా తప్పించుకుంటున్నారు. త్వరితగతిన అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి సీసీ కెమెరాలకు మరమ్మతులు చేయించాలని కోరుతున్నారు.

గ్రామంలో ఇటీవల జరిగిన దొంగతనాలు

- ఈ నెల 2న గ్రామానికి చెందిన గొర్రెల కాపరి కాలె నర్సయ్య షెడ్డులో నుంచి 20 గొర్రెలను గుర్తు తెలియని వ్యక్తులు అపహరించారు. సీసీ కెమరాలు పనిచేయకపోవడంతో పోలీసులు వారిని గుర్తించలేకపోయారు.
- ఇటీవల గ్రామం నుంచి యాదగిరిగుట్టకు వెళ్లే ప్రధాన రహదారి మార్గంలోనే ఉన్న ఇంటి వద్ద పార్కింగ్ చేసిన, గ్రామానికి చెందిన జమ్ము ఆంజనేయులు, జమ్ము శ్రీశైలం అనే యజమానులకు చెందిన రెండు బైక్‌లు రాత్రి సమయంలో అపహరణకు గురయ్యాయి.

వినియోగంలోకి తీసుకురావాలి



గ్రామంలో సీసీకెమెరాలు పనిచేయడం లేదు. ఇప్పటికే దొంగతనాలు ఎక్కువగా జరుగుతున్నాయి. ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి సీసీ కెమెరాలకు మరమ్మతులు చేయించి వినియోగంలోకి తీసుకురావాలి.

– కానుగు రాజీవ్ గౌడ్, వంగపల్లి

మరమ్మతులు చేయించాలని సూచించాం



వంగపల్లి గ్రామంలో కొన్ని సీసీ కెమెరాలు పనిచేయడం లేదు. వాటిని బాగు చేయాలని గ్రామ పంచాయతీకి సూచించాం. గ్రామంలోని యువత, ప్రజాప్రతినిధులు సీసీ కెమెరాల నిర్వహణపై దృష్టి సారించాలి. గ్రామంలో ఎవరైనా అనుమానంగా సంచరిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలి.

– సైదయ్య, యాదగిరిగుట్ట పట్టణ సీఐ

బలగం సినిమా ప్రదర్శన

మోటకొండూర్: మండల కేంద్రంతో పాటు చాడముత్తిరెడ్డిగూడెం, మేడికుంటపల్లి, అమ్మనబోలు గ్రామాల్లో శుక్రవారం రాత్రి బలగం సినిమాను ఎల్ఈడీ స్క్రీన్ ద్వారా ప్రదర్శించారు. ఈ సినిమాలోని సన్నివేశాలు బంధాలు, బంధుత్వాలను గుర్తుకు చేస్తున్నాయని గ్రామస్తులు పేర్కొంటున్నారు.

అడ్డగూడూరు: మండల కేంద్రంలోని రామాలయం వీధిలో బీఆర్ఎస్‌వీ తుంగతుర్తి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి బాలెంల అరవింద్ ఆధ్వర్యంలో శనివారం బలగం సినిమా ప్రదర్శించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ రణదీర్ రెడ్డి, వార్డు మెంబర్లు, మాజీ ఎంపిటీసీ జానార్దన్‌రెడ్డి పాల్గొన్నారు.

వలిగొండ : మండలంలోని గొల్లేపెల్లిలో గూడూరు శివశాంత్‌రెడ్డి, నాగారం లో మంచికంటి శోభజగన్ ఆధ్వర్యంలో శనివారం బలగం సినిమా ప్రదర్శించారు.

వైకుంఠధామాలు ఏర్పాటు చేయాలని వినతి

ఆలేరురూరల్: ఆలేరు మున్సిపాలిటీలోని 10, 11, 12వ వార్డుల్లో వైకుంఠధామాలు ఏర్పాటు చేయాలని బీఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి పత్తి వెంకటేష్ కోరారు. ఈమేరకు శనివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే గొంగిడి సునీత ఏర్పాటు చేసిన ప్రజాదర్బార్‌లో వినతిపత్రం అందజేశారు. వారిలో వి.శ్రీనివాస్, బాలరాజు, ఎండీ జమాల్, వెంకటేష్, రమేష్, కృష్ణ, రవి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలీ సంఘం నూతన కమిటీ ఎన్నిక

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలోని జేఏఎస్ ఫంక్షన్ హాల్‌లో శనివారం పద్మశాలీ సంఘం మండల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎలగందుల మహేష్, ప్రధాన కార్యదర్శిగా గాడిపెల్లి ఉదయ్‌కుమార్, ఉపాధ్యక్షులుగా శ్రీరాముల కృష్ణహరి, పొడుగు వెంకటేశ్వర్లుతో పాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. సమావేశంలో చేనేత సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పాశికంటి లక్ష్మీనర్సయ్య, పద్మశాలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పోచం కన్నయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు గంగుల రాములు, నాయకులు సోముల యాదగిరి, రచ్చ గోవర్ధన్, సుల్తాన్ పురుషోత్తం, మహేశ్వరం మురళి, దోర్నాల నరహరి, జోగు మత్స్యగిరి పాల్గొన్నారు.

ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలి

భువనగిరిటౌన్ : పదో తరగతి పరీక్ష పేపర్ లీకేజీపై ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలని యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బర్రె నరేష్ డిమాండ్ చేశారు. శనివారం భువనగిరి పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. అంతకు ముందు జైలు నుంచి విడుదలై భువనగిరికి వచ్చిన ఆయనకు యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో స్వాగతం పలికారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు రాజకీయాల కోసం అమాయక విద్యార్థుల భవిష్యత్‌తో చెలగాటమాడుతున్నాయన్నారు. పేపర్ లీకేజీపై ధర్నా చేస్తుంటే అక్రమంగా అరెస్టు చేసి జైలుకు పంపించడం దారుణమన్నారు. కార్యక్రమంలో వెంకటేష్, అశోక్, సాయి, శివ, రాజ్‌కుమార్, ఉపేందర్, రవితేజ, సందీప్, అక్షయ ఉన్నారు.

మాయమాటలతో ప్రజలను మోసం చేస్తున్న కేసీఆర్



హాథ్ సే హాథ్ జోడో యాత్రలో బీర్ల అయిలయ్య

తుర్కపల్లి: ఎన్నికల సమయంలో సీఎం కేసీఆర్ మాయమాటలతో హామీలిచ్చి, గెలిచాక వాటిని తుంగలో తొక్కి ప్రజలను మోసం చేశారని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య ఆరోపించారు. హాథ్ సే హాథ్ జోడో యాత్రలో భాగంగా శనివారం తుర్కపల్లి మండలంలోని మాధాపూర్, చిన్నలక్ష్మాపూర్, నాగాయపల్లి, నాగాయపల్లి తండాలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడెకరాల భూమి, దళితబంధు ఇప్పటి వరకు ఎంతమంది దళితులకు ఇచ్చారో చెప్పాలన్నారు. అర్హులందరికీ డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇస్తామని చెప్పి, తూతూ మంత్రంగా కొద్ది మందికి ఇచ్చి మభ్యపెడుతున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్ పార్టీకి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గుడిపాటి మధుసూదన్‌రెడ్డి, మండల అధ్యక్షుడు శంకర్‌నాయక్, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు భాస్కర్‌నాయక్, ఎంపీటీసీ సభ్యులు మోహన్‌బాబునాయక్, కానుగంటి శ్రీనివాస్, ప్రతిభారాజేశ్‌నాయక్, మహిళా అధ్యక్షురాలు ఐనాల చైతన్యమహేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

పంట నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి



వరిపంటను పరిశీలిస్తున్న జ్ఞానసుందర్

మోత్కూరు: కురిసిన అకాల వర్షాలకు నష్టపోయిన వరి, పండ్ల తోటల రైతులను ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు అన్నెపర్తి జ్ఞానసుందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మోత్కూరు మున్సిపల్ పరిధిలోని కొండగడప గ్రామంలో నష్టం వాటిల్లిన పంట పొలాలను ఆయన పరిశీలించి మాట్లాడారు. వ్యవసాయ అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి సమగ్రమైన నష్ట పరిహార నివేదికను ఉన్నతాధికారులకు సమర్పించాలన్నారు. వరి ఎకరాకు రూ.40 వేలు, మామిడి తోట ఎకరాకు రూ.80 వేలు, మిర్చి ఎకరాకు రూ.70 వేలు నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు రామ్మోహనాచార్యులు, ఎర్రబెల్లి యాదయ్య, సోముల రమేష్, కస్తూరి వీరస్వామి, దొండ నరేష్, అంబటి సోమయ్య, అంబటి విజయ్‌కుమార్, లెంకల లక్ష్మయ్య, సూదగాని రాములు, లెంకల యాదయ్య, సూదగాని లక్ష్మణ్ తదితరులున్నారు.


కాంగ్రెస్ బలోపేతానికి సమష్టిగా కృషి చేయాలి



శ్రీనివాస్‌రెడ్డికి నియామకపత్రాన్ని అందజేస్తున్న నాయకులు

భూదాన్‌పోచంపల్లి: కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కార్యకర్తలు సమష్టిగా పనిచేయాలని మండల కోర్ కమిటీ ప్రతినిధులు తడక వెంకటేశం, పాక మల్లేశ్ యాదవ్ అన్నారు. శనివారం భూదాన్‌పోచంపల్లి మండలంలోని జలాల్‌పురం, మెహర్‌నగర్, భీమనపల్లి, కనుముకుల గ్రామాల్లో మండల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో గ్రామశాఖ కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జలాల్‌పురం గ్రామశాఖ అధ్యక్షుడిగా నక్క శ్రీనివాస్‌రెడ్డి, ప్రధానకార్యదర్శిగా కేసారం శ్రీనివాస్‌రెడ్డి, యూత్ అధ్యక్షుడిగా మల్లికార్జున్, మెహర్‌నగర్ గ్రామశాఖ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులుగా కోట సురేందర్, ఆకుల వెంకటేశం, కోశాధికారిగా రాసునూరి యాదగిరి, యూత్ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులుగా కుందారం శ్రీకాంత్, కోట ప్రశాంత్, భీమనపల్లి గ్రామశాఖ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులుగా మర్రి రాజిరెడ్డి, సింగం సాయిలు, కనుముకుల గ్రామశాఖ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులుగా చుక్క రవీందర్, కోట నర్సిరెడ్డి ఎన్నికయ్యారు. కార్యక్రమంలో కోర్‌కమిటీ సభ్యులు మర్రి నర్సింహారెడ్డి, సామ మోహన్‌రెడ్డి, అనిరెడ్డి జగన్‌రెడ్డి, కళ్లెం రాఘవరెడ్డి, తోట శ్రీనివాస్, టింగిల్‌కార్ వెంకటేశ్, ఏర్పుల శ్రీనివాస్, గాలిబ్‌సాబ్, వడ్డేపల్లి విష్ణు, రమణారెడ్డి, ఆదిమూలం శ్రీను పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం



ఉపాధ్యాయుడిని సన్మానిస్తున్న పూర్వ విద్యార్థులు

చౌటుప్పల్: చౌటుప్పల్ జెడ్పీహెచ్ఎస్ 1978– 79 బ్యాచ్ పదో తరగతి పూర్వ విద్యార్థులు శనివారం స్థానికంగా ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈసందర్భంగా వారి గురువు దేవదానంను సన్మానించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు బడుగు శ్రీరాములు, కల్లెం అంజిరెడ్డి, కర్నాటి సత్యనారాయణ, చింతల కరుణాకర్‌రెడ్డి, యాదగిరిరెడ్డి, అంబటి ప్రమీల, తదితరులున్నారు.

కొనసాగుతున్న రిలే దీక్ష

ఆలేరురూరల్: ఆలేరు పట్టణ కేంద్రంలోని రైల్వేగేట్ వద్ద అండర్‌పాస్ సాధనకు బీజేపీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్ష శనివారం 9 రోజుకు చేరుకుంది. సాధన కమిటీ కోఆర్డినేటర్ బందెల సుభాష్ మాట్లాడుతూ రైల్వేట్రాక్‌కు ఇరువైపులా అప్రోచ్ రోడ్డు పనులు నిర్మించడంలో ఎమ్మెల్యేకు చిత్తశుద్ధి లేదని ఆరోపించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు బడుగు జాహంగీర్, చిరిగె శ్రీనివాస్, కటకం రాజు, కళ్లెం రాజు, పగడాల శ్రీనివాస్, జిల్లా నాయకులు తోట మల్లయ్య, జట్ట సిద్దులు, పస్తం ఆంజనేయులు, నర్సింహారెడ్డి, పత్తి రాములు, అయిలి సందీప్, మురళి, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

పూలే ఉత్సవ కమిటీ రాష్ట్ర కోఆర్డినేటర్‌గా ప్రవీణ్

రాజాపేట: జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఉత్సవ కమిటీ రాష్ట్ర కోఆర్డినేటర్‌గా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకుడు జూకంటి ప్రవీణ్ కుమార్ నియామకమయ్యారు. బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ ఆదేశాల మేరకు బీసీ సంక్షేమ శాఖ అధికారులు ఆదేశాలు జారీ చేశారు. పూలే ఆలోచనలు, భావజాలాల వ్యాప్తి కోసం కృషిచేస్తానని ప్రవీణ్ తెలిపారు.

ఉపాధ్యక్షుడిగా పూర్ణచందర్‌రాజు

ఆత్మకూరు(ఎం): మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవాల కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన పూర్ణచందర్‌రాజు నియామకమయ్యారు. ఈ మేరకు వెనుకబడిన తరగతుల మంత్రిత్వ శాఖ నుంచి శనివారం ఆయనకు ఉత్తర్వులు అందాయి.

యాత్రను జయప్రదం చేయాలి

చౌటుప్పల్ : జ్యోతిరావుపూలే, బీఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఈనెల 14నుంచి నిర్వహించనున్న రాజ్యాంగ పరిరక్షణ యాత్రను జయప్రదం చేయాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్, ఉపాధ్యక్షుడు పల్లె మధుకృష్ణ కోరారు. శనివారం స్థానికంగా నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. ఉప్పలపల్లి బాలకృష్ణ, ఎండీ ఖయ్యూం, దేవ రాజు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యం

• ప్రభుత్వ విప్ గొంగిడి సునీత



రాజాపేట: బొందుగులలో మామిడి తోటను పరిశీలిస్తున్న ప్రభుత్వ విప్ గొంగిడి సునీత



గుండాలకు చెందిన కాంగ్రెస్ నాయకులను బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న మహేందర్‌రెడ్డి

యాదగిరిగుట్ట : బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యమని ప్రభుత్వ విప్ గొంగిడి సునీత, డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. గుండాల మండలానికి చెందిన మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పురుగుల మల్లేష్ యాదవ్, కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు జక్కుల రాములు యాదవ్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ పురుగుల యాదిలక్ష్మీతోపాటు సుమారు 300లకు పైగా కాంగ్రెస్ పార్టీల నాయకులు శనివారం బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ ఇంటింటికీ సంక్షేమ పథకాలను అందించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. తొమ్మిదేళ్లలో సాధించిన ప్రగతిని ప్రజలకు వివరించాల్సిన బాధ్యత బీఆర్ఎస్ కార్యకర్తలపై ఉందన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు ఎండీ ఖలీల్, ఎంపీపీ తాండ్ర అమరావతి శోభన్‌బాబు, జెడ్పీటీసీ కొలుకొండ లక్ష్మీరాములు, రైతు బంధు కన్వీనర్ గడ్డమీది పాండరీగౌడ్, మాజీ జెడ్పీటీసీ మండడి రామకృష్ణారెడ్డి, మండల సెక్రటరీ జనరల్ సంగి వేణుగోపాల్ యాదవ్, మండల వైస్ ఎంపీపీ మహేందర్‌రెడ్డి, సర్పంచ్‌లు చిందం ప్రకాష్, సైదులు, భిక్షపతి, దుంపల శ్రీనివాస్ ఎంపీటీసీలు తదితరులున్నారు.

బాధిత రైతులను ఆదుకుంటాం

రాజాపేట: వడగండ్ల వానకు దెబ్బతిన్న పంటపొలాల రైతులను ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని ప్రభుత్వ విప్ గొంగిడి సునీత అన్నారు. రాజాపేట మండలంలోని బొందుగుల గ్రామంలో దెబ్బతిన్న వరి, పండ్ల తోటలను శనివారం ఆమె పరిశీలించారు. నష్టపోయిన రైతుల వివరాలు సేకరించి నష్ట పరిహారం అందేలా చూడాలని వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు. ఆమె వెంట ఎంపీపీ బాలమణి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కంచర్ల శ్రీనివాస్‌రెడ్డి, డీపీఓ పద్మావతి, ఏఈఓ ప్రణీత, ఆత్మా చైర్మన్ మేక వెంకటేశ్వర్ రెడ్డి ఉన్నారు.

రామన్నపేటలో రన్ ఫర్ జీసస్



రన్ ఫర్ జీసస్‌లో పాల్గొన్న క్రైస్తవులు

రామన్నపేట: రామన్నపేటలో శనివారం రన్ ఫర్ జీసస్ నిర్వహించారు. పల్లివాడ సీఎస్ఐ చర్చి నుంచి మునిపంపుల, దుబ్బాక గ్రామాల మీదుగా మండల కేంద్రంలోని ఐజీఎం చర్చ్ వరకు 12కిలోమీటర్ల మేర ఈ రన్ సాగింది. ఆయా గ్రామాల్లో క్రీస్తు బోధనలు వినిపించారు. కార్యక్రమంలో ఐజీఎం డైరెక్టర్ ఒబెద్ మిసాల్, రేపాల ప్రకాష్‌గుప్త, విద్యాసాగర్, పరంజ్యోతి, సుదర్శన్, జాన్‌పాల్, జేఎస్ స్తోత్రమ్మ, ప్రభువరకుమార్, కొత్తపల్లి అబ్రహంకుమార్, బాదె భిక్షం, ప్రతాప్, జోసెఫ్, స్వర్ణలత, సువర్ణ, సునీత పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీతోనే సామాజిక న్యాయం

సంస్థాన్‌నారాయణపురం: కాంగ్రెస్ పార్టీతోనే సామాజిక న్యాయం సాధ్యమవుతుందని ఆ పార్టీ మండల అధ్యక్షుడు ఏపూరి సతీష్ అన్నారు. సంస్థాన్‌నారాయణపురం మండలంలోని గ్రామశాఖల ఆధ్వర్యంలో శనివారం ఆయనను సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో పార్టీ విజయమే లక్ష్యంగా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో అక్బర్‌అలీ, రాసమళ్ల యాదయ్య, చిలుకూరి అంజయ్య, సిలివేరు నర్సింహ, మినుగు గోపాల్, పాలమోని నర్సింహ, రాచకొండ రమేష్, మారయ్య, చంద్రయ్య తదితరులున్నారు.

యాదగిరిపల్లిలో కాటమయ్య బోనాలు

యాదగిరిగుట్ట: మున్సిపాలిటీ పరిధిలోని యాదగిరిపల్లిలో గౌడ కులస్తులు శనివారం కాటమయ్య బోనాలు నిర్వహించారు. మహిళలు బోనాలను ఎత్తుకొని, శివసత్తులు, యువతుల సంప్రదాయ నృత్యాలు, డప్పు చప్పుళ్ల నడుమ ఊరేగింపుగా వెళ్లి స్వామివారికి బోనాలు సమర్పించారు.

సమస్యల పరిష్కారానికి నిరంతర పోరాటం

భువనగిరి : విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ఏబీవీపీ నిరంతరం పోరాటం చేస్తుందని ఆ సంఘం నల్లగొండ విభాగ్ కన్వీనర్ సుర్వి మణికంఠ అన్నారు. శనివారం భువనగిరి పట్టణంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2022–23 సంవత్సరానికి ఏబీవీపీ సభ్యత్వాల సంఖ్య 50 లక్షలకు చేరుకుందని, వచ్చే సంవత్సరంలో ఈ సంఖ్య కోటికి చేరుకుంటుందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు, ఎస్ఎఫ్‌డీ విభాగ్, కన్వీనర్ సామల సాయికుమార్, నగర కార్యదర్శి శివ, నాయకులు కరుణాకర్, ముఖేష్, సాయికుమార్, అక్షయ్, దీపిక, సాయికుమార్ పాల్గొన్నారు.

మోదీ పర్యటనను నిరసిస్తూ ఆందోళన



వలిగొండలో నిరసన తెలుపుతున్న సీపీఎం నాయకులు

భువనగిరిటౌన్: రాష్ట్ర విభజన చట్టం ప్రకారం తెలంగాణకు దక్కాల్సిన హక్కులు, వాటాల్లో కేంద్ర ప్రభుత్వం నిరాకరిస్తుందని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ ఆరోపించారు. శనివారం ప్రధానమంత్రి మోదీ పర్యటనకు వ్యతిరేకంగా భువనగిరిలో సీపీఎం ఆధ్వర్యంలో మోదీ గో బ్యాక్ అంటూ నినాదాలు చేస్తూ నిరసన ప్రదర్శన చేపట్టారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు నర్సింహ, అనురాధ, రవీందర్, బాలరాజు, పాండు, నర్సింహ, రాజు, వెంకటేశం ఉన్నారు.

కేంద్ర ప్రభుత్వ హామీలు అమలుచేయాలి

వలిగొండ : కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు చేసిన వాగ్దానాలను అమలు చేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు మద్దెల రాజయ్య అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ శనివారం చేపట్టిన హైదరాబాద్ పర్యటనకు వ్యతిరేకంగా వలిగొండలోని మెయిన్ రోడ్డుపై ధర్నా చేపట్టి నిరసన తెలిపారు. కార్యక్రమంలో సిర్పంగి స్వామి, కూర శ్రీనివాస్, మెరుగు వెంకటేశం, దుబ్బ లింగం, యాదగిరి, రామస్వామి, లక్ష్మయ్య, నాగరాజు, మధు, నర్సింహ, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

మోదీ ఇచ్చిన హామీలు అమలు చేయాలి



భువనగిరిటౌన్: నిరసన తెలుపుతున్న సీపీఐ నాయకులు




యాదగిరిగుట్ట రూరల్: పెద్దకందుకూరులో ప్లకార్డులు ప్రదర్శిస్తున్న సీపీఐఎం నాయకులు

భువనగిరిటౌన్: ప్రధాని నరేంద్ర మోదీ రాష్ట్ర పర్యటన నేపథ్యంలో భువనగిరి పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట శనివారం సీపీఐ నాయకులు మోదీ గో బ్యాక్ నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. ఈసందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఏశాల అశోక్ మాట్లాడుతూ రాష్ట్రానికి ఇచ్చిన హామీలు అమలు చేసిన తరువాతే తెలంగాణలో ప్రధాని పర్యటన చేపట్టాలన్నారు. కార్యక్రమంలో మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షులు సోమన సబిత, సీపీఐ భువనగిరి మండల సహాయ కార్యదర్శి పుట్ట రమేష్, నాయకులు బసవయ్య, సత్తయ్య, జహంగీర్ ఉన్నారు.

యాదగిరిగుట్ట రూరల్: ప్రధాని మోదీ హైదరాబాద్ పర్యటనకు వ్యతిరేకంగా సీపీఐఎం యాదగిరిగుట్ట మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం పెద్దకందుకూరు గ్రామంలో ప్లకార్డులు ప్రదర్శించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు మంగ నర్సింహులు మాట్లాడుతూ రాష్ట్ర విభజన చట్టం ప్రకారం దక్కాల్సిన హక్కులు, వాటాలను కేంద్ర ప్రభుత్వం నిరాకరిస్తూ, నిర్లక్ష్యం చేస్తుందని ఆరోపించారు. కార్యక్రమంలో సర్పంచ్ బీమగాని రాములు, మండల కార్యదర్శి బబ్బూరి పోశెట్టి, కాల్లె స్వామి, జోగు శ్రీనివాస్, యాదగిరి, సంపత్, నరసింహ పాల్గొన్నారు.

14 నుంచి ఇంటింటికి సీపీఐ



వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న సీపీఐ నాయకులు

యాదగిరిగుట్ట: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఈ నెల 14 నుంచి వచ్చే నెల 14వ తేదీ వరకు 'బీజేపీ హఠావో.. దేశ్ కో బచావో' నినాదంతో నిర్వహించే ఇంటింటికీ సీపీఐ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ, బండి జంగమ్మ కోరారు. శనివారం యాదగిరిగుట్ట పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో కార్యక్రమ వాల్‌పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ నెల 18, 19వ తేదీల్లో యాదగిరిగుట్ట మండలంలో బైక్ ర్యాలీలు ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు బబ్బూరి శ్రీధర్, మండల కార్యదర్శి జిల్లా జానకీరాములు, సహాయ కార్యదర్శి కల్లెపల్లి మహేందర్, మండల కార్యవర్గ సభ్యులు పేరబోయిన పెంటయ్య, ఆరే పుష్ప, పేరబోయిన బంగారి, మూనుకుంట్ల నర్సమ్మ తదితరులున్నారు.

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

వలిగొండ: రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బోడ సుదర్శన్ అన్నారు. ఈనెల 14 నుంచి నిర్వహించనున్న ఇంటింటికి సీపీఐ కార్యక్రమ వాల్‌పోస్టర్‌ను శనివారం వలిగొండ మండల కేంద్రంలో ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో పోలేపాక యాదయ్య, బలికే మొగులయ్య, పారుపల్లి నరసింహ, ఎల్లంకి మహేష్, సుద్దాల సాయికుమార్, కృష్ణ కుమార్, యాట నరసింహ, రమేష్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.